ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : డీఎస్ఓ

ధాన్యాన్ని పరిశీలిస్తున్న డీఎస్ఓ

గుర్రంపోడ్, డిసెంబర్ 12: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని చామలేడు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. సన్న రకం ధాన్యాన్ని పూర్తి స్థాయిలో శుభ్రం చేయించి, తేమ శాతం 17 వచ్చిన తరువాత కాంటా వేసి మిల్లులకు పంపించాలని సెంటర్ ఇన్‌చార్జికి సూచించారు. అనంతరం పాల్వాయి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను తనిఖీ చేశారు. ఆయన వెంట సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ హరీశ్, గిర్దావర్ రావుల సైదులుగౌడ్, పంచాయతీ కార్యదర్శి తలారి యాదయ్య ఉన్నారు.

డంపింగ్ యార్డు చెత్తను రీసైక్లింగ్ చేసేలా చర్యలు

● ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

సిబ్బందికి సూచనలిస్తున్న ఎమ్మెల్యే

మిర్యాలగూడ, డిసెంబర్ 12: పట్టణంలోని డంపింగ్‌యార్డులో ఉన్న తడి, పొడి వ్యర్థాలను వేరు చేసి వాటిని ఉపయోగకరంగా మార్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం డంపింగ్‌యార్డును మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో డంపింగ్‌యార్డు అస్తవ్యస్తంగా ఉండి దుర్వాసన వచ్చేదని, కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడేవారన్నారు. తాను పలుమార్లు డంపింగ్‌యార్డును పర్యవేక్షించి మార్పులు చేయడం వల్ల ఇప్పుడు ఇబ్బందులు లేవన్నారు. తడి వ్యర్థాలతో కంపోస్ట్, పొడి వ్యర్థాలతో కవర్లను, ప్లాస్టిక్‌ను వేరు చేసి ఉపయోగకరంగా మారుస్తున్నామన్నారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు, నాయకులు ఉన్నారు.

గ్రామ పంచాయతీ ఆవరణలోనే కొత్త భవనాన్ని నిర్మించాలి

● మాటూరు గ్రామస్తుల ధర్నా

ధర్నా నిర్వహిస్తున్న మాటూరు గ్రామస్తులు

త్రిపురారం, డిసెంబర్ 12: మాటూరు గ్రామంలో శిథిలావస్థకు చేరిన గ్రామపంచాయతీ భవనాన్ని తొలగించి దాని స్థానంలో కొత్త భవనాన్ని నిర్మించాలని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మడుపు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని మాటూరు గ్రామంలో గురువారం గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ నడిబొడ్డున ఉన్న పాత గ్రామపంచాయతీ భవన ఆవరణలోనే నాలుగు గుంటల ఖాళీ స్థలం ఉందని, అయినా కొంతమంది తమ స్వార్థం కోసం గ్రామపంచాయతీ భవనాన్ని గ్రామ శివారులో నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. పంచాయతీ భవనం గ్రామ శివారులో నిర్మిస్తే ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. గ్రామం మధ్యలోనే నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రవినాయక్, మాజీ సర్పంచ్ బాలూనాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ సైదానాయక్, నాయకులు బిచ్చునాయక్, నాగయ్య, చంద్రు, పెద సైదులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పలువురి పరామర్శ

శ్రీనివాస్‌ను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 : అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు పసునూరి శ్రీనివాస్‌ను గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పరామర్శించారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య ఉన్నారు.

చిట్యాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా వినోద

వినోద

చిట్యాల, డిసెంబర్ 12 : చిట్యాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా వట్టిమర్తికి చెందిన నర్ర వినోదామోహన్‌రెడ్డిని నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. మోహన్‌రెడ్డితోపాటు అయితరాజు యాదయ్యను వైస్ చైర్మన్లుగా, డైరెక్టర్లుగా దారా యాదయ్య, కోనేటి యాదగిరి, రెముడాల యాదయ్య, దుబ్బాక అరుణ, షేక్ కరీంసాబ్, కొండ ఎల్లయ్య, తొడుసు వీరయ్య, లెంకల విజయేందర్‌రెడ్డి, బింగి కొండయ్య, నీరుడు రాంరెడ్డి, బూరుగు కృష్ణయ్య, గజ్జల భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ సుంకరి మల్లేశ్‌గౌడ్, జిల్లా మార్కెటింగ్ అధికారి, నకిరేకల్ వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

చిత్తలూరులో వైద్య శిబిరం

శాలిగౌరారం, డిసెంబర్12 : మండలంలోని చిత్తలూరు గ్రామంలో హైదరాబాద్‌లోని మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి సహకారంతో మాజీ ఎంపీటీసీ దాసరి ప్రమీలాబ్రహం ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యదర్శి వెంకన్న, డాక్టర్ మేకల సుష్మ, నిఖిత, రవీందర్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed and notified that our client **KOPPULA JANGAIAH, S/o. KOPPULA KRISHNAIAH,** Residing at Polepally Ramnagar Village, Chinthapally Mandal, Nalgonda District, have entered into **Link Document Sale Deed No. 4114/91, Dated 22nd day of November, 1991 G+1 House bearing No. 7-111, Godakondla Village, in respect of Survey No. 104/ఇ, Admeasuring 80.6 Sq.yard or its equivalent to 67.44 Sq.mtrs., SITUATED at GODAKONDLA VILLAGE, Under Godakondla Grampanchayath, Chinthapally Mandal, Nalgonda District, State of Telangana** with its absolute owner and peaceful possessor of above house. East: 18-0 Feets Vedalupu Gala Road, West: PWD Road, North: Padakanti Lateef gari Plot, South: Vedire Prabhakar Reddy Plot. Recently our client found that they lost a original **Link Document No. 4114/91, Dated 22nd day of November, 1991, Registered at Office of the Sub-Registrar, Devarakonda, Nalgonda District.**

That if any persons find the said document requested to return the back the same to the undersigned for which they will be suitably rewarded.

Sd/- METTU GOVERDHAN REDDY
Off & Res: H.No. 11-8-99/44,
Narasimhapuri Colony,
Saroornagar, Hyderabad-500 035,
Ph: 24032135, 9440485846.

నర్సింహాచార్యులుకు శిరోమణి రత్న అవార్డు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 : మాంద్ర గ్రామ ఆంజనేయస్వామి ఆలయ అర్చకుడు ఉత్తరపల్లి నర్సింహాచార్యులుకు అర్చక శిరోమణి రత్న, జ్యోతిష్య బ్రహ్మ అవార్డును టీటీడీ వారు అందించారు. గురువారం తిరుమల తిరుపతి దేవస్థానంలోని మహతి ఆడిటోరియంలో ఎన్ఎస్ లైవ్ ఆస్ట్రో నిర్వహించిన కార్యక్రమంలో అర్చకత్వం, వాస్తు జ్యోతిష్యంలో విషేష సేవలు అందించిన నర్సింహాచార్యులుకు అర్చకుడు రంగాచార్యులు అవార్డు అందించారు.

అవార్డు అందుకుంటున్న నర్సింహాచార్యులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

I, **NALLAGANTI SHIVAIAH** alias NALLAGANTI SHIVAN (Old Name), S/o. Nallaganti Ramulu, R/o. H.No.4-41, Thripuraram (Vi) & (Mdl.), Nalgonda (Dist) I have changed my Name (New Name) **NALLAGANTI SHIVAN,** S/o. Nallaganti Ramulu.

WANTED

★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | తొలుపులి: 9182777638

ఎగుమతుల్లో అనువైన ఉత్పత్తులపై దృష్టి సారించాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

కనగల్‌లో అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, డిసెంబర్ 12: జిల్లాలో జరిగే ఎగుమతులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎగుమతులకు అనువైన ఉత్పత్తులు, క్లస్టర్ల అభివృద్ధికి కావాల్సిన పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత మనమై ఉందన్నారు. ఈ విషయంలో స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం ఇస్తున్నట్లు చెప్పారు. వారు ముందుకు వస్తే భూమి కూడా కేటాయిస్తామన్నారు. సమావేశంలో ఎఫ్ఐఈఓ కుల కర్ణి, డీఏఓ శ్రవణ్, డీహెచ్ఓ సాయిబాబా, ఎఫ్టీఓ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

అంబులెన్స్ ప్రారంభం

నల్లగొండ సిటీ : కనగల్ మండలానికి కేటాయించిన 108 అంబులెన్స్‌ను గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ అంబులెన్స్‌లో మానిటరింగ్ వ్యవస్థతో పాటు పాయిజన్ కేసుకు వాహనంలోనే చికిత్స అందించే విధంగా సౌకర్యాలు ఉన్నాయన్నారు. అనంతరం పీహెచ్‌సీలో సబ్ సెంటర్‌ల వారీగా మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న పీహెచ్‌సీ భవనాన్ని పరిశీలించారు. ఆమె వెంట డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, తాసీల్దార్ పద్మ, పీహెచ్‌సీ వైద్యాధికారి రామకృష్ణ ఉన్నారు.

పలువురికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 : మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన చల్ల యాదయ్య మాతృమూర్తి మారమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం గ్రామానికి వెళ్లి మారమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. చౌడంపల్లి గ్రామానికి చెందిన నర్ర వెంకట నర్సింహారెడ్డి మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లి నివాళులర్పించారు.

ప్రేమ వివాహం విఫలమై యువకుడి ఆత్మహత్య

చిట్యాల, డిసెంబర్ 12 : ప్రేమించి పెండ్లి చేసుకున్న రెండు నెలలకే భార్యతో విడిపోవల్సి రావడంతో మనస్తాపానికి గురై యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన చిట్యాలలో గురువారం జరిగింది. ఎస్ఐ ఎన్. ధర్మ తెలిపిన వివరాల ప్రకారం.. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన చిర్రబోయిన మహేశ్(26) రెండు నెలల క్రితం అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమించి పెండ్లి చేసుకున్నాడు. రెండు నెలల్లోనే ఇద్దరి మధ్య మనస్పర్థలు ఏర్పడి ఇద్దరూ విడిపోవాలని నిర్ణయించుకున్నారు. ఈనెల 11న పెద్ద మనుషుల సమక్షంలో ఈ మేరకు ఒప్పందం చేసుకున్నారు. దాంతో తీవ్ర వనస్తాపానికి గురైన మహేశ్ గురువారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే అతను మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతుడి తండ్రి మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

హాలియా, డిసెంబర్12 : హాలియాలోని 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నిర్వహణ పనులు చేపడుతున్నందున శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ధన్‌రాజ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దాంతో పాటు యాచారం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నల్లగొండలో..

నల్లగొండ సిటీ : జిల్లా కేంద్రంలోని 11 కేవీ విద్యుత్ లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని రుద్రమదేవికాలనీ, తెలంగాణ కాలనీ, హిమగిరి కాలనీ, గోకుల్ నగర్, బ్లూహిల్స్ కాలనీ, ఇంద్రారెడ్డి రైస్ మిల్, రూరల్ పోలీస్‌స్టేషన్, ఎండోమెంట్ ఆఫీస్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కర్తయ్య

హాలియా, డిసెంబర్ 12 : ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గొట్టిపాటి కర్తయ్య ఎంపికయ్యారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన అసోసియేషన్ సమావేశంలో ఆయనను ఎంపిక చేశారు. ప్రస్తుతం కర్తయ్య జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేస్తున్నారు. కర్తయ్య ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎంపికవడంపై హాలియా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు కాకునూరి రమేశ్‌గౌడ్, పరమేశ్, ఆవుల చంద్రశేఖర్‌యాదవ్, యడవల్లి రాంబాబు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

పెద్దవూర, డిసెంబర్ 12: మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహం విద్యార్థులకు ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి సొంత నిధులతో కొనుగోలు చేసి అందించిన దుప్పట్లను గురువారం జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, నాయకులు యాదగిరిగౌడ్, గుంటుక వెంకట్‌రెడ్డి, చామల సువర్ణారెడ్డి, ఉంగరాల శ్రీను, పగడాల నాగరాజు, మేకల శ్రీకాంత్ పాల్గొన్నారు.

అయ్యప్ప మహా పడిపూజ

పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్

శాలిగౌరారం, డిసెంబర్ 12 : శాలిగౌరారం గ్రామ పంచాయతీ పరిధిలోని పావురాలగూడెంలో బీఆర్ఎస్ నాయకుడు రాపాక రాజు నివాసంలో గురువారం అయ్యప్ప స్వామి మహా పడి పూజ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, కట్టా వెంకట్ రెడ్డి, గుండా శ్రీనివాస్, మామిడి సర్వయ్య, గుజిలాల్ శేఖర్‌బాబు, బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు కల్లూరి నాగరాజుగౌడ్, దాసరి వెంకన్న, అంబాల కృష్ణమూర్తిగౌడ్, బడేసాబ్, రాచకొండ గణేశ్, బీసు రవి ఉన్నారు.

15న సామూహిక వ్రతాలు

నకిరేకల్, డిసెంబర్ 12 : ఈ నెల 15న స్థానిక సత్యసాయి మందిరంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గురువారం షిర్డీ సాయి సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయంలో దత్తాత్రేయ జయంత్యోత్సవాలు, సాయి మండల పూజ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఉప్పల వెంకటరమణ, సభ్యులు బండారు వేణుగోపాల్, తొనుపునూరి రాంబాబు, పోతుల రాములు, రామచొక్కం, కూరెళ్ల శ్రీనివాస్, వంటెపాక సైదులు, మునుగోటి సైదులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సహకరించాలి

నార్కట్‌పల్లి, డిసెంబర్12 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి వచ్చిన దరఖాస్తుల పరిశీలనకు ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ ఉమేశ్ కోరారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోనివారు ఉంటే మండల పరిషత్ కార్యాలయంలో చేసుకోవచ్చని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకరించాలి

నిడమనూరు, డిసెంబర్ 12 : గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు అఖిలపక్ష పార్టీలు సహకరించాలని ఎంపీడీఓ జి.వెంకటేశం అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అఖిల పక్ష పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సూపరింటెండెంట్ బోనగిరి రమేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటి సత్యపాల్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కొండేటి శ్రీను, ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల దీక్షను జయప్రదం చేయాలి

హాలియా, డిశంబర్ 12 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద టీపీయూఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాగ్రహదీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం నాయకులు కోరారు. గురువారం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను హాలియాలో ఎంఈఓ గుండా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు రేణికుంట్ల రాజశేఖర్ నాయకులు గుర్రం ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ప్రకాశ్, అక్కయ్యబాబు, సుధాకర్, పుష్పలత, జితేందర్‌రెడ్డి, యాదయ్య, హర్షవర్ధన్, నరేశ్ పాల్గొన్నారు.

నేడు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

తిరుమలగిరి(సాగర్), డిసెంబర్ 12: నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు గురువారం మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్‌హాల్లో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి సీఎం సహాయనిధి చెక్కులు అందించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు : ఎస్ఐ

మర్రిగూడ, డిసెంబర్ 12 : మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు, సంరక్షకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి హెచ్చరించారు. గురువారం బైక్‌లు నడుపుతున్న మైనర్‌లతో పాటు ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మైనర్‌లకు వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారు.

పోలింగ్ కేంద్రాలపై సందేహాలు తెలుపాలి

మిర్యాలగూడ రూరల్,డిసెంబర్12 : గ్రామ పంచాయతీ ఎన్నికలకు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద వార్డుల వారీగా ప్రదర్శించిన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలపై సందేహాలుంటే శుక్రవారం సాయంత్రం 5 గంటలలోగా తెలుపాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ రమేశ్ కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కార్యాలయ పర్యవేక్షణాధికారి కరుణాకర్‌రావు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

జాలుబావిగూడెం వాసికి డాక్టరేట్

మాడ్గులపల్లి, డిసెంబర్ 12: మండలంలోని చిరుమర్తి గ్రామపంచాయతీ పరిధిలోని జాలుబావిగూడెం గ్రామానికి చెందిన మోదుగు నరేందర్‌రెడ్డి చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నుంచి రసాయన శాస్త్రంలో పీహెచ్‌డీ పట్టా పొందారు. 'డిజైన్, సింథసిస్ అండ్ బయోలాజికల్ ఎవాల్యూషన్ ఆఫ్ సమ్ నావల్ హెటిరో సైక్లిక్ కాంపౌండ్స్, మాజ్ మాన్టీ క్యాన్సర్ అండ్ మాన్టీ మైక్రోబియల్ ఏజెంట్స్' అనే అంశంపై డాక్టర్ కవిత పర్యవేక్షణలో చేసిన పరిశోధనలకు గానూ యూనివర్సీ ఆయనకు డాక్టరేట్ డాక్టరేట్ పొందిన నరేందర్‌రెడ్డి ప్రొఫెసర్లు, మిత్రులు అభినందించారు.

వివాహిత అదృశ్యం

నిడమనూరు, డిసెంబర్ 12 : భర్తతో తగాదా పడి ఇంటి నుంచి వెళ్లిన మహిళ కనిపించకుండా పోవడంతో పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఊట్కూరు గ్రామానికి చెందిన జెర్రిపోతుల ఝాన్సీ (28) ఇటీవల పత్తి చేను పీకే విషయమై భర్త జెర్రిపోతుల నర్సింహతో గొడవపడింది. ఈ నెల 7న ఉదయం భర్త కూలి పనులకు వెళ్లగా సాయంత్రం 4 గంటల సమయంలో చిన్న కూతురు త్రీజ (7)ను వెంటబెట్టుకొని ఐకేపీ కేంద్రానికి వెళ్తున్నట్లు పక్కింటి వారితో చెప్పి వెళ్లింది. రాత్రి వరకు ఇంటికి రాకపోవడం, మొబైల్ స్విచ్‌ఆఫ్ రావడంతో ఆమె కోసం భర్త బంధువులు, సన్నిహితుల ఇండ్లల్లో వెతికాడు. ఆచూకీ లభించక పోవడంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపాల్‌రావు తెలిపారు.

కొనసాగిన సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మె

● పలు ఉపాధ్యాయ సంఘాల మద్దతు

సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న టీఆర్‌టీఎఫ్ నాయకులు

రామగిరి, డిసెంబర్ 12: విద్యాశాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె గురువారం మూడో రోజు కొనసాగింది. పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు మొలుగురి కృష్ణ మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లతో సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తమకు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని, అప్పటి వరకు పే స్కేల్ ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి రూ.10 లక్షల జీవిత బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ విరమణ చేసిన వారికి రూ. 25 లక్షలు ఇవ్వాలని రీ-ఎంగేజ్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

టీఆర్‌టీఎఫ్ నాయకుల మద్దతు

కలెక్టరేట్ ఎదుట సమ్మె చేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులను టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నిమ్మగోని జనార్దన్, తరాల పమేశ్ యాదవ్, గౌవర సలహాదారుడు పంతేనపల్లి సైదులు కలిసి మద్దతు తెలిపారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

● మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

వైద్య శిబిరాన్ని ప్రారంభించి పరీక్షలు చేయించుకుంటున్న రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), డిసెంబర్ 12 : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సూచించారు. దేవరకొండ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నీలా రవికుమార్ జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని వాసవీ కల్యాణ మండపంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. శిబిరంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు సత్యనారాయణ, నీలా పాండురయ్య, గాజుల రాజేశ్, చీదెళ్ల వెంకటేశ్వర్లు, మల్లయ్య, రుక్మారెడ్డి, నీలా బుచ్చయ్య, బొడ్డుపల్లి కృష్ణ, అఫ్రోజ్ పాల్గొన్నారు.

రవీందర్‌నాయక్‌కు పరామర్శ

చందంపేట : నేరేడుగొమ్ము మండలం పెద్ద మునిగల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కేతావత్ రవీందర